# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
## నారాయణపేట

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES




మంత్రి నిరంజన్‌రెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళ

## సుస్థిర పాలన అందిస్తున్నాం

- పనిచేసి ధైర్యంగా ఓట్లడుగుతున్నాం..
- కారుగుర్తుకు ఓటేసి సహకరించాలి
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

8



ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్‌లో వడలు వేసి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

వివరాలు 12లో..



నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్

# పేట.. అభివృద్ధికి బాట

- జిల్లా ఆవిర్భావంతో మారిన రూపురేఖలు
- అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నియోజకవర్గం
- ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
- నారాయణపేటలో దూసుకుపోతున్న కారు
- హ్యాట్రిక్ దిశగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అడుగులు

8

నారాయణపేట నియోజకవర్గంలో 'గులాబీ' గుబాలిస్తున్నది. 2009 నుంచి ఇతర పార్టీల అభ్యర్థులే విజయం సాధిస్తుండగా.. 2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడింది. అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు 'కారు' ఎక్కిన రాజేందర్‌రెడ్డికి పట్టం కట్టారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు జిల్లాగా ఏర్పాటు కావడంతో అభివృద్ధి పరుగులు పెడుతున్నది. కనీవిని ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున ప్రగతి పనులు చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన రోడ్ల విస్తరణను పూర్తి చేశారు. జిల్లా కేంద్రంలో పార్కులను అభివృద్ధి చేశారు. ఊహించని రీతిలో జరుగుతున్న పనులను చూసి ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

*- నారాయణపేట, నవంబర్ 16*

- మహబూబ్‌నగర్‌లో త్వరలో అంతర్జాతీయ క్రీడాపోటీలు
- హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తా..
- క్రీడాకారుల కోసం సకల సౌకర్యాలు కల్పించాం..

# క్రీడాహబ్‌గా తీర్చిదిద్దుతాం

- అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టో అమలు
- క్రీడా, ఎక్సైజ్ శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్‌ను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతామని క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్టేడియంలో ఉదయం వాకర్స్‌తో ముచ్చటించారు. అనంతరం పలువార్డుల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడాకారుల కోసం సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఉదండాపూర్ నుంచి కృష్ణాజలాలను తీసుకొచ్చి మినీ ట్యాంక్‌బండ్‌ను నింపుతామన్నారు. శిల్పారామంలో వాటర్ రైడింగ్, వేవ్ పూల్ వంటి అడ్వెంచర్ స్పోర్ట్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పేదలకు ఎక్కడ కష్టం జరుగుతుందో అక్కడ తాను ఉంటానన్నారు. ఎన్నికల్లో అఖండ విజయం సాధించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు.

*- మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 16*



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## అబద్ధాల కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

- మోసపూరిత గ్యారెంటీలను నమ్మితే నాశనమే..
- అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలి
- హస్తం, కమలం పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

వివరాలు 12లో..

- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి
- కాంగ్రెస్ మాటలు నమ్మితే ఆగమైతరు
- ఆత్మకూరు ప్రజల చిరకాల వాంఛ నెరవేరుస్తా..
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

12

## హ్యాట్రిక్ సీఎం కేసీఆరే..



గోపన్‌పేటలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



గులాబీ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్, సాగునీళ్లు బంద్
- 10 హెచ్‌పీ మోటర్లు పెడితే రైతులు ఆగమే..
- పార్టీలకతీతంగా అన్ని వర్గాల అభివృద్ధే తమ లక్ష్యం
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

12

- ఇంటింటికీ సంక్షేమాన్ని అందించే సర్కారు ముద్దు..
- 55ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం
- పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో ఊహించని అభివృద్ధి
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

12

## దళారుల రాజ్యం వద్దు



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి